# యమునా తటిలో ★ ఆడపా రామకృష్ణారావు

[బంగారువెన్నెల సోనలై కురిసిన ఒక శారద రాత్రి....చిఱుగాలికి ఉయ్యాలలూగే యమునానది నీటి నీలాలలో పండువెన్నెల జలక్రీడ లాడుకుంటున్నది....తమాలశాఖల నల్లుకొన్న పూలతీగెలు పూగిపూగి పరిమళిస్తున్నవి.

కృష్ణుడు లేని గోకులంలో నిలువలేని రాధ ఏ మధురస్మృతుల బరువుతోనో యమునాతీరం వెంబడి నిదానంగా నడుస్తున్నది....పరాకుగా మ్రోగే ఆమె కాళ్ళ మువ్వలసవ్వడిలో నీరసించిన హృదయపు కదలిక ప్రతిధ్వనిస్తున్నది.]

రాధ:—అతీతే వేఱు. జాబిల్లి రేకల రాకకు పులకితమయ్యే సాగరంవలె కృష్ణయ్య నగుమొగం చూసి గోకులం మురిసిపోయిన ఆ కాలానికి మఱి సాటిలేదు.

ఈవేళకూడా అదే యమున గలగలా పరుగులు పెడుతున్నది. అవే సైకతాలు తళతళ మెరుస్తున్నవి. అవే తమాలపంక్తులు నీడలు తీరుస్తున్నవి. అవే అడవితీగెలు విరియబూస్తున్నవి. కాని వీనిలో ఆనాడు అణువు అణువునా నిండారిన మధురచైతన్య మేదీ?

కృష్ణయ్యతో సమంగా గోకులపు కళాకాంతులే-హాసరేఖలే తరలివెళ్ళినవి. ఈనాడు గోకులం వ్యగ్రమతియై వేయికళ్ళతో మధురాపురి మార్గంవంక చూస్తున్నది.

అక్కడ మధురానగరిలో రాకరాక వచ్చిన రాచబిడ్డ ఏ నర్తకి చరణనూపురస్వనాల నడుమనో, ఏగాయని కలకంఠకంఠ మధురాలాపనాల నడుమనో, ఏ ప్రియబాంధవి కుశలభాషల నడుమనో గోకులంలో అలుముకొన్న ఒంటరితనాన్ని, యమునాతరంగాలలో వృధాపోయే వెన్నెలను, మురళీ స్వరానికై మోడువారిన హృదయాలను మఱచిపోయాడు.

రాధ జోలపాడి నిదురపుచ్చితేనే కాని కన్ను మూయనని మంకిపట్టు....రాధ లాలించి వెన్నమీగడలు తినిపిస్తేనేకాని అల్లరి మాననని గోము....మధురలో ఏ రాధ తీరి కూర్చున్నది నిదుర పుచ్చడానికి? అక్కడ మధురాన్నపానీయాలుంటాయి కాని నవనీతంకూడా వుంటుందా?

[ఎవరో వెనుక మెసలిన సవ్వడి వినిపించగా త్రుళ్ళిపడి రాధ వెనుతిరిగి చూస్తుంది. ఎవ్వరూ కనిపించరు.]

రాధ:—ఎందుకు చెప్పుమా ఈవేళ పదపదే హృదయం భ్రమిస్తున్నది? వేసే అడుగడుగున, కడచే క్షణక్షణాన కృష్ణయ్య మధుర మోహన స్మృతియే మోసులెత్తి పూలుపూస్తున్నది? ఇంతలో బాధ....బాధలో ఆశ....ఆశలో అనునయం—మనస్సు పరిపరివిధాల తూలింతల పాలవుతున్నది. కలలా యివి? కరుడుగట్టిన కన్నీటికథలా?

[మళ్ళీ మువ్వలధ్వని విని రాధ వెనుతిరిగి చూడగా అల్లంతదూరంలో గోరింటపొద మాటు నుండి నడచివస్తున్న చెలికత్తె గోమతి కనిపిస్తుంది. క్రమంగా గోమతి రాధను సమీపిస్తుంది.]

గోమతి:—అమ్మయ్యా!.... ఇప్పటికి దొరికావు. ఇంతసేపటినుంచి నీకోసం గోకులంలో ఇంటింటా వెదుకుతున్నాను. ఇంత నడిరేయి వేళ-మేఘాల మాటున జాబిల్లి చిన్నపోయినవేళ, యమునా స్రవంతి పాట చాలించినవేళ—ఇక్కడ ఒంటరిగా ఎందుకు తిరుగుతున్నావే?

రాధ:—ఔను గోమతీ! ఇప్పుడు వెన్నెల విరికన్నెలతో దాగుడుమూత లాడడం లేదు. అలలుకూడా మఱి పలకడంలేదు. పండుటాకులు కూడా గొంతు మూసుకున్నవి. కాని ఇంత అనంత నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ నా హృదయమే ఒక్కటెన్నున ఘోషపెడుతున్నదే!

ఎక్కడ నిశ్చలత! ఎక్కడ శాంతి! ఎటు తిరిగినా ఈనాడు నాకు హృదయపు రవరవలే! మువ్వల గలగలలే! వేణువు మధురిమలే!

గోమతి:— ఇటు ఈమాలతీ లతవంక చూడు....తెమ్మెరల సయ్యాటలకు ఈ పువ్వులెట్లా నృత్యం చేస్తున్నాయో!

రాధ:—ఇదే మాలతి తీగె నేను జోలపాడితేనే కాని వూరుకోనని కృష్ణయ్య గోము చేస్తూ వుంటే చూసిచూసి పక్కన నవ్విం దొకనాడు- ఇక్కడ ఇదే పున్నాగవృక్షచ్ఛాయలో ఉన్నట్టుండి మాయమై యమునాతీరమంతటా వెతికించాడు. ఇక్కడ ఈ కదంబవృక్షపుమొదట మురళి మ్రోగిస్తే గోకులం మాధురీ సంపదను సంతరిం



చుకున్నది. తానులేని గోకుల మేవిధాన నవ్వ గలదు ?

మధురలో ఏ మధురానుభూతిలో మగ్నమై వున్నాడో కృష్ణయ్య-గోకులాన్ని, నవనీతాన్ని, రాధను అంతా మఱచిపోయాడు.

గోమతి:—మఱచిపోయాడా ? .... వేదనలో కూడా రాగాన్ని రంగరించిన ఈ నీ చల్లని మాటలలో, ఆతని స్మృతిలో జాగృతమైన ఈ నీ కోమల భావనలో లేడా నీకృష్ణుడు ?

రాధ:—అదీ వాస్తవమే. ఈనాడు ఎటుచూసినా అతని రూపే కళ్ళలో మెదులుతున్నది ! తూరుపు తెలవాతేవేళ యమునలో నీళ్ళు ముంచుతూవుంటే నిండుకడవలో కృష్ణయ్య చూపు.... సిగలో తురుముకోవాలని నాగమల్లెపువ్వు కోయబోతూవుంటే విరిసేరేకులలో కృష్ణయ్య నవ్వు.... ఆరువెన్నెట్లో పాలు పితుకుతూవుంటే పాల నురుగులో కృష్ణయ్య రూపు——తన పాదధూళితో పరవశమైన యమునాతీరంలో కృష్ణయ్య అడుగడుగునా రూపమెత్తి విహరిస్తున్నాడా ? లేదు.... ఎక్కడి మధుర ? ఎక్కడి గోకులం ? మధురలో మధురమధుర నృత్యగీతాల వేడుకలో మైమఱచినవారికి పేదగోకులం జ్ఞాపకముంటుందా ?

ఈవేళ గోకులమంతా దిగులుపాటుతో మధురాపురివంక ఆశతో చూస్తున్నది. రాధ వేదన పొంగిపొంగి వాకలై హోరుపెడుతున్నది, కృష్ణయ్య వినలేడా ? వినిరాడా ?

గోమతి:—ఎటువంటి వేదన ! ఎక్కడో యమునాతీరంలో కూర్చున్న ఒక చిన్న హృదయపు మూగపిలుపే అగుగాక ! ఐనా రాగరాజితమైన ఈ సందేశం మధురాపురిలో మైమఱచిన కృష్ణుని మేలుకొలపదా ? అతని చరణాలు గోకులపు బాటనే అనుగమించవా ? యమునాతటిలో రాధ సాన్నిధ్యానికి చేరరావా ? కాని నువ్వు

---

# నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు
# 1959-61వ సం॥ల రెండవ
# విక్టొరీ ఋణమును
## – గురించిన విషయములు

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు మొదటి విక్టొరీ ఋణము (1957) పదునొకండు నెలలు లోపుగానే అనగా 1945వ సం॥ ఫిబ్రవరిలో 112 కోట్ల రూపాయలకు మించిన ఋణమియ్యబడిన తర్వాత తిరిగి తీసికొనబడినది.

అదే విధమైన ఉత్తమ షరతులమీద జారీచేయబడిన నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే రెండవ (1959-61వ సం॥పు) విక్టొరీ ఋణము మరల తెలుపబడునంతవరకు, ఇప్పుడు అమలులో నున్నది.

ఈ ఋణమును మీ బ్యాంకర్లద్వారా కొనవచ్చును. వారు అన్ని విషయములను యేర్పాటు చేయుదురు. లేక బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ, కాన్పూరులోని రిజర్వుబ్యాంకు అఫ్ ఇండియాలో లేక ఇతర స్థలములందుండు ఇంపీరియల్ బ్యాంకు అఫ్ ఇండియావారి శాఖలలో లేక ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైన మీరు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

సంవత్సర మొకటికి నూటికి 3 వంతుల రేటు చొప్పున (డివిడెండ్ల) లాభములో భాగమునుండి ఆదాయపుపన్నును తీసివేయగా మిగిలిన పైకము ఆగస్టు 15వ తేదినను, ఫిబ్రవరి 15వ తేదినను సంవత్సరమునకు రెండు సార్లు మీ పై విలాసమునకు పంపబడును.

ఈ ఋణములో మీరు ఎంత మొత్తమునైనను దాచుకొనవచ్చును.

మూలధనము భద్రముగానుండునని హామీ యియ్యబడినది. సదరు ఋణమును అసలు విలువకు 1959వ సం॥ ఆగస్టు 15వ తేది కంటె ముందుగాకాకుండ, 1961వ సం॥ ఆగస్టు 15వ తేదికంటె ఆలస్యము కాకుండ విడుదలచేసికొనవచ్చును.

మీరు దాచుకొన్న మొత్తమును ఏకాలమందైనను మీరు తీసికొనవచ్చును. ఏలనన, సదరు ఋణము మార్కెటులో ఎప్పుడు పడితే అప్పుడు క్రయమగును. కనుక ఇప్పుడే దానికి దరఖాస్తు పెట్టుకొనుడు.

ఆదాయపు పన్ను చెల్లింపనవసరములేని, లేక తక్కువ రేటు చొప్పున ఆదాయపు పన్ను చెల్లింపవలసిన బాపతు ఋణదాతలకు ఆదాయపు పన్నులో ముజరా ఇయ్యబడును.

AAA 222

# డబ్బునుకూడబెట్టి అప్పుగానీయండి
# నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే
# 1959-61వ సం॥ల
# రెండవ విక్టొరీ
# ఋణమును కొనుడు

గవర్నమెంటు అఫ్ ఇండియా ఫైనాన్సు డిపార్టుమెంటువారిచే జారీచేయబడినది.

పోల్చగలవా ? కృష్ణుడు నీ మ్రోలనే వుంటే నువ్వు తెలుసుకోగలవా ?

[రాధ తడబాటుతో చూస్తూవుండగా గోమతి కృష్ణునిగా మారిపోతుంది. రాధ పట్టరాని ఆనంద సంభ్రమాలతో మఱి మాటలేకుండా నిలిచిపోతుంది.]

కృష్ణుడు:—ఎంత తియ్యగా తిడుతున్నావే ! ఇక చెప్పు—కృష్ణుడు మధురలో మైమఱచే వున్నాడా ? రాధ అడుగుల్లో అడుగులే మలుపుకుంటూ అనుసరిస్తున్నాడా ?

మాటాడవేం ?

రాధ:—నువ్వు దఱిలేనివేళ ఎవేవో మాటలు నీకు చెప్పాలని, ఏ సంగతులో వినాలని కోరికలు. నువ్వు దాపున చేరినక్షణాన అన్నీ మాయమవుతాయి. హృదయంలో పదిలం చేసుకున్న నా ప్రశ్నానీకానికి నీదరహాసరేఖలే సమాధానం. ఏం చెప్పను ?

కృష్ణుడు:—నవనీతకోమలమైన నీ హృదయపు మూగపిలుపు అనంతావధిమీదుగా వచ్చి నన్ను తోడితెచ్చింది. అనురాగమూర్తివి - నీ ప్రేమవలన నేను ధన్యుణ్ణి. నీ జోహారులకోసం మురళీస్వరాలు నిరీక్షిస్తున్నాయి. ఇదిగో నీ అభిమానరాగం....

[కృష్ణుడు మురళి మ్రోగించబోతూ వుండగా రాధ వారిస్తుంది.]

రాధ:—కాదుకాదు. ఈవేళ నన్ను వాయించనీ మురళి. ఇదో నా గజపుతీసరం తీసుకో. నీ మాలతీవనమాల ఇటుతే. నా సీమంతిని తీసుకుని నీ నెమలిపించం నా కమర్చు. కుంకుమం నువ్వు తీసుకుని కస్తూరితిలకం నా నుదుట దిద్దు. రా ! నీ కనకవసనం నాకిచ్చి ఈ నీలిచీర నీవుతీసుకో.

ఇక మురళి తొలిపాఠం నాకు నేర్పు. ఏ స్వరానికి 'రాధ' పేరు పలుకుతుందో చెప్పు. ఏ స్వరానికి మయూరధ్వని వినిపిస్తుంది ? ఏ స్వరానికి రసాలశాఖలు మొగ్గ తొడుగుతాయి ? పికాంగన పంచమశ్రుతి ధ్వనించే స్వరమేది ? తీవెలను విరియబూయించే స్వరమేది ? పాపలను నిదురపుచ్చే స్వరమేది ?

[కృష్ణుడు రాధ పెదవులకు మురళి నందిస్తాడు. రసతరంగితమైన మనస్సుతో రాధ మురళి వాయించాలని ఏకదీక్షతో ప్రయత్నిస్తుంది. మురళి పలకదు, కృష్ణుడు నవ్వుతాడు. రాధ చిన్నపోతుంది.]

కృష్ణుడు:—చూశావా మఱి ! మురళి కమలినీ కంఠానికి శ్రుతి పలుకనంటున్నది. పిచ్చి రాధా ! ఈ మురళి కృష్ణునికే తప్ప మఱెవరికీ మ్రోగదు. అప్పుడైనా 'రాధ నాదే' అని తప్ప మఱొకమాట పలకదు. వినిపిస్తాను రా !

* ఆనందవాణి

## సమానహక్కులతో బాధ్యతలు

